విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 29, జూలై 2023

టీచర్లను వేధిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కడప డీఈవో రాఘవరెడ్డిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : కడప జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ అధికార పార్టీ నాయకులకు బంట్రోతులా పనిచేస్తూ టీచర్లపై అసభ్యంగా మాట్లాడుతూ వ్యక్తిగతంగా కించపరచడం, మహిళా టీచర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు అతనిపై విచారణ జరిపి చట్టపర చర్యలు చేపట్టి సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి తనకు లేని అధికారాలను ఆపాదించుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, అధికారపార్టీ నాయకులకు తొత్తులా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు లేకుండా కేవలం కడప జిల్లాలో ఉపాధ్యాయులు కానీ విద్యార్థులు ఎవరైనా నిరసనలు, ఆందోళన తెలపకూడదని అలా చేస్తే వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీ చెయ్యడం ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమే కాకుండా దుర్మారంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. జిల్లాలో టీచర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని కులం పేరుతో దూషించడం, వ్యక్తిగతంగా కించబరచటం, మహిళా టీచర్లకు ఫోను చేసి అసభ్యంగా మాట్లాడడం, విచారకరమని, ఆదర్శంగా ఉండాల్సిన విద్యాశాఖాధికారి విద్యాశాఖకే తలవంపులు తెచ్చేలా వ్యవహరించడం విచారకరమని, రాష్ట్ర, జిల్లా విద్యాశాఖధికారులు ఇతనిపై విచారణ జరిపించి తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

రికార్డులను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్ర - అవుకు : పశుసంవర్ధక శాఖ ఆళ్లగడ్డ డిప్యూటీ డైరెక్టర్ వరప్రసాద్ అవుకు ప్రభుత్వ వైద్యశాలలోని రికార్డులను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడీ పరిశ్రమ రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పశు వైద్యాధికారి డాక్టర్ భారతీదేవిని ఆదేశించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ భారతి దేవి, పశు మిత్ర రవికుమార్, గోపాలమిత్ర హరినాథ్ లు పాల్గొన్నారు.

హెూంగార్డ్ కుటుంబానికి చెక్కు అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర - నంద్యాల : చనిపోయిన హెూంగార్డ్ కుటుంబానికి జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి 30లక్షల రూపాయల చెక్కును అందజేశారు. సిరివెళ్ల మండలం గుండంపాడు గ్రామానికి చెందిన కుమ్మరి రాజశేఖర్ నంద్యాల పట్టణ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్‌లో హెూంగార్డుగా (నెం. 324) విధులు నిర్వహించేవాడు. కొంత మంది వ్యక్తులు సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ వద్ద మద్యం సేవిస్తుండగా ఇక్కడ మద్యం సేవించవద్దని రాజశేఖర్ అభ్యంతరం వ్యక్తం చేయగా వారు అతనిపై దాడి చేసి, హత్య చేయాలనే ఉద్దేశంతో గేటుపై విసిరి గాయపరచగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చనిపోయిన కుమ్మరి రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండుటకు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అతని కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన బెన్ఫిట్స్ అందించి, రాజశేఖర్ భార్యకు నంద్యాల యూనిట్ నందు హెూంగార్డ్ గా ఉద్యోగమివ్వడం జరిగింది. అలాగే రాజశేఖర్ నంద్యాల యాక్సిస్ బ్యాంక్ నందు శాలరి పాకేజీ అకౌంట్ కలిగి ఉన్న కారణంగా బ్యాంక్ వారు శాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ ద్వారా 30లక్షల రూపాయల చెక్కును,అతనికి కూతురు ఉన్న కారణంగా అదనంగా 8 లక్షల రూపాయలను మొత్తం 38 లక్షల రూపాయలను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు హెూం గార్డ్ కమాండెంట్ మహేష్ కుమార్,అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, ఆర్మ్డ్ రిజర్వ్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఎఆర్ డిఎస్పీ రంగముణి,యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది మధుబాబు, శశికుమార్, కృష్ణమోహన్, భ్రమరనాథ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగపర్చుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగపర్చుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నందిపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన పలు ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా ఆయన అందజేశారు.ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి కొన్ని సాంకేతిక సమస్యలతో ధ్రువీకరణ పత్రాలు పొందలేని వారు జగనన్న సురక్షలో పొందవచ్చని తెలిపారు. కుల మత వర్గ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. తహశీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, వైకాపా జిల్లా ప్రచార అధ్యక్షుడు పేరం సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు గురువిరెడ్డి,రాజారెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ భర్త జయ రామకృష్ణ, పార్టీ నాయకులు వెంకటసుబ్బయ్య, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రి అసోసియేట్స్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర- నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని భరత్ కాంప్లెక్స్ నందు శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఖాద్రి అసోసియేట్స్ కార్యాలయాన్ని కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, టి పి ఓ బాలమద్దయ్య ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ కాద్రి అసోసియేట్స్ ప్రారంభోత్సవ ముఖ్య ఉద్దేశం తమ గృహ నిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ అప్రూవల్స్, ఎస్టిమేట్స్, ఇంటీరియర్ వర్క్స్, ప్లానింగ్ అప్రూవల్ తదితర సేవలను అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. నిర్వాహకులు సద్దాం హుస్సేన్, కర్నూల్ ఏఎస్ఐ ఖాదర్‌బాషా,మహబూబ్ బాషా,జిలాన్ భాష,షఫీ ఉల్లా, లాయర్ జాకీర్,మహబూబ్‌అల్ల,నారాయణగౌడ్ పాల్గొన్నారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : మండలంలోని పెద్దయమ్మనూరు గ్రామంలో ప్రజల అవసరాల నిమిత్తం ట్యాంకర్ తో నీటిని సరఫరా చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి నూర్ భాషా మాట్లాడుతూ కుందూనదిలో నీరు కలుషితం కావడంతో పాటు దుర్వాసన వెదజల్లుతుండడంతో చేపలు కుప్పలు కుప్పలుగా మృతి చెందాయన్నారు. పశువులు కూడా తాగేందుకు నీరు ఇబ్బందిగా ఉండడంతో గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో పొలంలో ఉన్న ఊట బావిలో నీటిని తీసుకుని వస్తూ ప్రజలకు అందిస్తున్నామన్నారు.

మణిపూర్‌లో ఘాతుకానికి పాల్పడిన వారిని ఉరితీయాలి

విశాలాంధ్ర - అవుకు : మణిపూర్‌లో మహిళలపై ఘాతుకానికి పాల్పడిన వారిని ఎలాంటి విచారణ లేకుండా ఉరి తీయాలి అని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాల కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అవుకు పట్టణంలో ఏఐటీయూసీ అవుకు మండల అధ్యక్షుడు నాగఆంజనేయులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న శివ బాలకృష్ణ మాట్లాడుతూ పార్లమెంటులో మణిపూర్ ఘటనపై ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే వారు మాట్లాడకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎన్నికల్లో మోడీ హటావో దేశ్ బచావో నినాదంతో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. మణిపూర్ ప్రజలకు దేశంలోని మహిళలకు ప్రధానమంత్రి క్షమాపణ చెప్పాలని శాంతి భద్రతలను పరిరక్షించడంలో విఫలమైనా ప్రధాని, కేంద్ర హెూం మంత్రి రాజీనామా చేయాలని అన్నారు. మహిళలపై ఆకృత్యాలకు పాల్పడిన వారికి ఉరిశిక్ష విధించి ,భవిష్యత్తులో ఇలాంటి ఆకృత్యాలకు చేయడానికి ఎవరైనా భయపడేటట్లు శిక్ష విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటీయూసీ బనగానపల్లి మండల కార్యదర్శి జి కుళాయి స్వామి, అవుకు మండల ఆయా అధ్యక్షురాలు మేరీ, రవి, విజయ్, హుస్సేన్, చిన్నమ్మ, శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు : మణిపూర్ హింస, ఆదివాసీ మహిళలపై దౌర్జన్యాలు, గిరిజన చర్చిల ధ్వంసం, కుకీ గిరిజనుల హత్యలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వ సహకారంతో జరుగుతున్నాయని, మోడీ మౌనం మరియు నిష్క్రియాత్మకత మణిపూర్ ఆదివాసీలపై హింసాత్మక దాడులకు పాల్పడేవారికి లైసెన్స్ అని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఇమ్మానియెల్ , సర్పంచ్ జైపాల్ ఆరోపించారు. వెలుగోడులో దళిత, క్రైస్తవ సంఘాలు, చర్చిల ఆధ్వర్యంలో శుక్రవారం ఐఎస్ఐ చర్చి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ భారత రాష్ట్రపతి తొలి గిరిజన మహిళ కూడా మౌనం వహించడంపై అసహనం వ్యక్తం చేశారు. మతోన్మాద శక్తుల ఆకృతులను ఓడించేందుకు, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడేందుకు, సరైన ఆలోచనాపరులైన పౌరులు, ప్రజాస్వామ్య లౌకిక, రాజ్యాంగ శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మునిరుద్దీన్ , ఎంఆర్పీఎస్ నాయకులు నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ సిబ్బందికి మీరే జీతాలు ఇవ్వండి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న కార్మికులకుకు గతంలో మాదిరిగానే ప్రభుత్వమే పెండింగ్ జీతాలు అందించాలని గ్రామ సర్పంచులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వారు పాల్గొన్నారు. ఇటీవల గ్రామ పంచాయితీ లకు 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన నిధుల నుంచి క్లాప్ సిబ్బందికి ఆరు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలంటూ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీ చెయ్యడం పై వారు విస్మయం వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో అనేక పారిశుధ్య పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, వీధి దీపాలు, పైప్ లికేజి తదితర అత్యవసర పరిస్థితుల్లో నిధులు అవసరం ఉన్నందున స్లాప్ సిబ్బంది గతంలో మాదిరిగానే స్వఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారానే జీతాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఎంపిపి నల్లకాలువ తిరుపాలమ్మ, ఎంపీడీఓ మోహన్ కుమార్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సై నారాయణ రెడ్డి, కరివేన సర్పంచ్ మాణిక్యమ్మ, వెంకటాపురం సర్పంచ్ మహానంది గంగాదేవి, కురుకుంద సర్పంచ్ మాబున్ని, కొట్టాల చెరువు సర్పంచ్ నాగ లక్ష్మి, వడ్ల రామాపురం సర్పంచ్ లక్ష్మి, తాండా సర్పంచ్ నాగులు నాయక్, అమలాపురం సర్పంచ్ మధు బాబు, సిద్ధ పల్లె సర్పంచ్ ఎల్లా రెడ్డి, బాపనంతాపురం సర్పంచ్ దరగయ్య, ముస్టేపల్లి సర్పంచ్ దేవి బాయి, శ్రీపతి రావు పేట సర్పంచ్ వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లి : అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఏపీ గిరిజన సమైక్య రాష్ట్ర మూడవ మహాసభలకు గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు పేర్కొన్నారు. 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ర్యాలీ బహిరంగ సభ 30వ తారీఖు ప్రతిని ధుల సభ జరుగనున్నది తెలిపారు. 26 జిల్లాల నుండి రాష్ట్ర మహాసభలకు గిరిజన సోదరులు, భూమిపుత్రులు, ఆదివాసులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారని అందువలన నంద్యాల జిల్లా నుండి బనగానపల్లె నియోజకవర్గం నుంచి ఆదివాసీలు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని తెలిపారు.

సేంద్రీయ పంటల సాగు పై అవగాహన

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : శాస్త్రీయ సేంద్రీయ వ్యవసాయంపై రైతులు ఆసక్తి కనపరచాలని మండల వ్యవసాయ అధికారి జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దవెంతుర్ల గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం లో భాగంగా రైతులకు మినుము సాగుపై అవగాహన కల్పించారు. గ్రామంలో రైతుల గ్రూపు ఏర్పాటు, ఎన్నిక, ప్రాథమిక సర్వే నిర్వహణ, బ్యాలెట్ పెట్టే పరీక్ష తదితర వాటిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అనేక విప్లవతమైన మార్పులు చేసుకుంటున్నాయని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చు కోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చేలా ఆధునిక సాగు పద్ధతులు తెలుసుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయంతో భూసారం తగ్గకుండా అధిక ఫల సాయం సాధించవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య,ఎఈఓ నాగరాజు, ఎంపీఈఓ మనోహర్, రైతులు పాల్గొన్నారు.

నాటు సారా కల్తీకల్లును నివారించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లో నాటు సార, కల్తీకల్లు పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం పట్టణంలోని ఎక్సైంజ్ ఆఫీస్ ముందు ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రగతిశీల మహిళా నాయకురాలు ఎస్ సూరిబి ,సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు పి మజీద్ మియా, పి లాజరస్ పాల్గొని మాట్లాడుతూ నియోజవర్గంలో విచ్చలవిడిగా నాటు సారా ఏరులై పారుతుందని, కల్తీకల్లు వలన చాలామంది అనారోగ్యానికి గురై చనిపోతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐ ని కోరగా సిబ్బంది కొరత ఉంది మేము ఏం చేయలేము అని ఎక్సైజ్ సీఐ చేతులు ఎత్తేయడం చాలా విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు స్పందించి నియోజకవర్గంలో నాటు సారా, కల్తీకల్లు నిషేధించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.పీడీఎస్‌యూ నాయకులు మద్రి స్వామి, కె.లక్ష్మీ దేవి, రాధానారాయణమ్మ, పద్మావతి, వెంకటేశ్వర్లుఆంజనేయులు నాగేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు గ్రామపంచాయతీ కార్మికులు మరియు స్వచ్ఛభారత్ కార్మికులు తమ డిమాండ్ల సాధనకు ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఏవో ఉమర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల ను రెగ్యులర్ చేయాలి. 11వ పీఆర్సీ ప్రకారము కనీస బేసిక్ వేతనం 20 వేలు తగ్గకుండా చేయాలి.స్వచ్ఛ భారత్ కార్మికుల ను , గ్రామ పంచాయతీ కార్మికులు గా గుర్తించాలి. జి.నెం.680 అమలు పరిచి 10 వేలు తగ్గకుండా వేతనం ఇవ్వాలి. పెండింగ్ వేతనాలను గ్రామ పంచాయితీ కి సంబంధం లేకుండా ప్రభుత్వ మే నేరుగా ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి శ్రీనివాసులు మండల అధ్యక్షుడు నాగమోహన్ , అవాజ్ జిల్లా కమిటీ నాయకులు మహమ్మద్ రఫీ, వెలుగోడు గ్రామపంచాయతీ సంఘం అధ్యక్షుడు జాన్ ,కార్యదర్శి శిఖామణి , వీరాంజనేయులు, యేసు, మరియమ్మ, శాంతమ్మ హేమలత, ప్రతాప్, ప్రకాష్ రావు, కెవి శేఖర్, అంజి తదితర కార్మికులు పాల్గొన్నారు.

ముస్లింలకు రక్షణపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో ముస్లిం సమాజంపై గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వంలో వివక్షకు గురిచేయడం, దాడులు, హత్యలు, ఆత్మహత్యలు పెరిగిపోయాయని, దీనిపై ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్య ంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టబోతున్నట్లు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సుహైల్ రానా, మహబూబ్ బాషాలు వివరించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నందు పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్ సమక్షంలో చంద్రబాబు చేతుల మీదుగా కరపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠంఎక్కినప్పటి నుండి రాష్ట్రంలో ముస్లింలపై జరిగిన వరుస సంఘటనలు ముస్లిం సమాజానికి వివరించే ప్రయత్నం ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చేస్తుందన్నారు.గత నాలుగున్నరేళ్ళలో కేవలం ముస్లింలపైనే దాదాపు 28 సంఘటనలు జరగడం చాలా హేయమైన చర్య అని, రాష్ట్రంలో ముస్లింలపై ఇంత జరుగుతున్నా ముస్లింల పక్షపాతి అని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి ఏ సంఘటనపై కూడా నోరు మెదపకపోవడం దేనికి సంకేతమో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ముస్లిం ఇంటికి తిరిగి ముస్లింల ద్రోహి అయిన జగన్ రెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

ఏసీబీ వలలో వైద్యఆరోగ్యశాఖ సీనియర్ అసిస్టెంట్

విశాలాంధ్ర - నంద్యాల : లంచం తీసుకుంటూ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అశోక్ కుమార్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.శుక్రవారం నంద్యాలజిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చింతమాని అశోక్ కుమార్ అదే కార్యాలయంలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఫిర్యాదుదారుడు తప్పెట నాగ ఆంజనేయులు యొక్క జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లు 5 లక్షల రూపాయలు ప్రాసెసింగ్ చేయడానికి ఫిర్యాదుదారు వద్ద నుండి 6వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. ఫిర్యాదుదారు స్పందన 14400 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో ఏసీబీ అధికారులు వలపన్ని అశోక్ కుమార్ లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. లంచపు కరెన్సీ నోట్లను ముద్దాయి వద్ద నుండి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఏసీబీ తిరుపతి అదనపు ఎస్పీ దేవకుమార్, ఇన్స్ పెక్టర్లు తేజేశ్వర్‌రావు, వెంకట కృష్ణారెడ్డి, వంశీనాథ్, ఇంతియాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

విశాలాంధ్ర - నంద్యాల : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమూన్ పిలుపునిచ్చారు. వన మహెూత్సవంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్, కలెక్టర్ సతీమణి తమీమ్ అనా స్రియాలు మొక్కలు నాటి నీళ్లు పోశారు. జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా అంతటా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పచ్చదనం పెంపొందించేందుకు ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సోషల్ ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ సూచించారు. మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు.డ్వామా పిడి రామచంద్రరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖాధికారి నాగరాజు, డిఎఫ్ఓ ఎన్డికె ప్రసాద్, ఎంపీడీవో సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ పకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బాచ్చాపురం గ్రామంలోని ఎంపీపీ స్కూల్ నందు ఇన్స్టిట్యూషన్ ప్లాంటేషన్స్ కార్యక్రమం ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యములో మొక్కలు నాటారు. ఈ కార్యక్రములో ఎంఈఓ శోభా వివేకవతి, ఎపిఓ గణేష్, ఈసీ రంగయ్య , పంచాయతీ కార్యదర్శి రాంబాబు , టెక్నికల్ అసిస్టెంట్ రవి ప్రసాద్ రెడ్డి , ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వర్ రావ్, సచివాలయం సిబ్బందీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏపీఓ రవిప్రకాష్ అన్నారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా మండలం లోని ఇంజేడు, ఉయ్యాలవాడ గ్రామాల్లో రైతుల పొలాల్లో 90 కొబ్బరి మొక్కలు, 110 నిమ్మ మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నాటినట్లు పేర్కొన్నారు. మొక్కల సంరక్షణకు నిర్వహణకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే మూడు సంవత్సరాల పాటు అందిస్తుందని ఏపీవో స్పష్టం చేశారు.టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రుద్రవరం : అడవుల సంరక్షణ అలాగే వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఆలమూరుఫారెస్ట్ సెక్షన్ అధికారి మక్తర్ భాష తెలిపారు.శుక్రవారం జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ ఆదేశాల మేరకు రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఉత్తర్వుల మేరకు అంతర్జాతీయ పులుల దినోత్సవము ను పురస్కరించుకొని నల్లమల అటవీ ప్రాంతానికి సమీపములోని ఆలమూరు సెక్షన్ పరిధిలోనీ బాచేపల్లి, ఆర్ కృష్ణాపురం గ్రామాలలో అంతర్జాతీయ పులుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వన్యప్రాణి సంరక్షణ యొక్క ప్రాముఖ్యత అటవీ ఆవరణ వ్యవస్థ సమతుల్యత లో పెద్ద పులి ప్రధాన పాత్రవహిస్తుంది. దానివల్ల పర్యావరణము సమతుల్యం గా ఉంటుంది అని అందువల్ల పెద్ద పులి కి హాని తలపెట్ట వద్దు అని, ఉచ్చులు పెట్టవద్దని స్థానిక ప్రజలకి తెలియజేయడం జరిగింది . ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. బీట్ ఆఫీసర్లు జేమ్స్ పాల్, హుస్సేన్ భాష, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 29, జూలై 2023

ఓర్వకల్లు పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు : ఓర్వకల్లు పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ రికార్డులను,పరిసరాలను పరిశీలించారు. పోలీసులు అన్ని వేళలాఅప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .న్యాయం కోసం పోలీసుస్టేష న్ ను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్టప్రకారం న్యాయం చేయాలన్నారు.జిల్లా ఎస్పీ వెంట కర్నూలు రూరల్ సిఐ శ్రీనివాస రెడ్డి, ఓర్వకల్లు ఎస్సై రాజా రెడ్డి ఉన్నారు.

రైతుల పట్ల ఎస్సైకు ఎందుకు వివక్షత

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : దేశానికి దశా,దిశా చూపుతున్నదే వ్యవసాయము, అదే రైతు అన్యాయానికి గురవుతున్నరని తెలిసి కూడా ఆ ఎస్సై ఎందుకు పేద రైతుల పట్ల వివక్షత చూపుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సీపీఐ పెద్దకడబూరు మండల కార్యదర్శి వీరేష్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో భూమిలేని నిరుపేద రైతులు గత 30 ఏళ్లుగా సాగు చేసేవారని, గతంలో విధులు నిర్వహిస్తున్న మాజీ విఆర్ఓ మహబూబ్ పటేల్ బడాభూ స్వామి దగ్గర అక్రమ సంపాదనకు లోబడి నకిలీ పట్టాలను అందజేయడంతో ఆ యజమాని ఆర్ఓ ఆర్, అడంగల్ పట్టాదారు పాస్ పుస్తకాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు అసైన్ మెంట్ భూమిలో సాగు చేసుకుంటున్న నిరుపేద రైతులకు అండగా సీపీఐ నిలుస్తూ దశలవారీగా ఉద్యమాలు చేపడుతున్నామన్నారు. పెద్ద కడుబూరు తహాశీల్దార్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అసైన్మెంట్ భూమి అసైన్మెంట్ కమిటీలో పొందుపరచలేదని నివేదిక జారీ చేసినప్పటికీ, న్యాయం చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. పెద్దకడబూరు ఎస్సై బడా భూ యజమానితోచేతివాట తీసుకొని సెక్షన్ 145 విధించడం సిగ్గుచేటన్నారు. రైతులపై అక్రమంగా విధించిన సెక్షన్145ను ఎత్తివేయాలని, అసైన్మెంట్ భూమిలో సాగు చేసుకుంటున్నా నిరుపేద రైతులకు ఆర్ఓఆర్,అడంగల్ ఆన్లైన్లో ఎక్కించాలని కోరారు. అక్రమంగా నకిలీ డాక్యుమెంట్స్‌తోపట్టాలనుపొందిన ఆ బడభూయా జమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ రైతుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యానికి గురవుతున్నారని డౌన్ డౌన్ సబ్ కలెక్టర్ అంటూ నినాదాలు హెూరెత్తించారు. పరిపాలనాధికారి గోవింద్ సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు.మంత్రాలయంమండలకార్యదర్శి తిక్కన్న,రెక్కల గిడ్డయ్య, హనుమంతు, జాఫర్,పటేల్,కుమ్మరి చంద్ర,వెంకటేష్,హయత్, పటేల్, నరసింహులు, గోపాల్,నాగేష్

జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఏబీవీపీ జూనియర్ కళాశాల బంద్ విజయవంతం అయిందని ఏబీవీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలల బంద్ చేయడం జరిగింది. పట్టణంలో ఏబీవీపీ నాయకులు మారుతి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో 2 వేలకు పైగా ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజన పథక అమలు చేయాలని, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని అలాగే ప్రతి మండలానికి ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి మరియు నీట్,జేఈఈ,మెయిన్స్ పేర్లతో జరుగుతున్న కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని బ్రాండ్ పేరున విద్యా వ్యాపారం చేస్తున్న చైతన్య ,నారాయణ కళాశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. ఏబీవీపీ నాయకులు బాబా, కార్తీక్,కృష్ణ ,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయట ఉన్న పిల్లలను గుర్తించండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి, గంగులపాడు గ్రామాల్లో పర్యటించి సర్పంచ్ చంద్రకళ, వైసీపీ నేత యంకప్ప స్వామితో సమావేశమై వాలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన భద్రతలను సక్రమంగా నిర్వర్తించాలని, సర్పంచ్ కు జవాబుదారీతనంగా పనిచేయించాలని వాలంటీర్లను ఆదేశించారు. అలాగే దొడ్డిమేకల గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజల అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పెద్దకడబూరు గ్రామ శివారులోని జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యత ఉండాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

ఓటరు జాబితా సమగ్రహంగా విచారించాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని చెరుకులపాడు కొసన పల్లి గ్రామాలను శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం ఎన్నికల అధికారి మోహన్దాస్ పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ ఓట్లు గాని చనిపోయిన వ్యక్తుల ఓట్లు గాని వెంటనే తొలగించాలని బి ఎల్ ఓ లకు సూచించారు వీరి వెంట ఆరే మస్తాన్ వల్లి గ్రామ తలారులు సంబంధించిన అధికారులు ఉన్నారు.

వర్షం రాకతో ఊపందుకున్న వ్యవసాయ పనులు

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలో వారం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి ఎర్ర నల్లరేగడి భూముల్లో రైతులు పత్తి ,వేరుశనగ ,మిరప ,జొన్న ఇతర పంటలను వేసుకోవడానికి నిమగ్నులయ్యారు. వర్షం రాకతో రైతులు విత్తనాలను పొలాల్లో నాటించారు .వర్షం వల్ల రైతులు వ్యవసాయ కూలీలు బిజీబిజీగాఉన్నారు. వ్యవసాయ కూలీలు దొరకక పోవడంతో పెద్ద రైతులు ట్రాక్టర్ల ద్వారా విత్తనాలను పొలాలు నాటారు. తుంగభద్ర డ్యామ్ లో 59 టీఎంసీల నీరు చేరడంతో ఆయకట్టు రైతులు వరి నారు ముళ్ళు వేసుకోవడానికి సిద్ధమయ్యారు. రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ ద్వారా రైతులకు ఎరువులు అందించినట్లు వ్యవసాయ సహాయక అధికారి తస్లీమా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు తక్కువ ధరకు యూరియాను సరఫరా చేసుకుంటే ఎకరాకు 25 వేల రూపాయలు అవుతుందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బిజెపి కౌన్సిల్‌సభ్యుడు చిదానంద విజ్ఞప్తి చేశారు.

హైపటైటిస్ వ్యాధి పై అవగాహన అవసరం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సాధారణంగా కాలేయంపై తీవ్ర ప్రభావం చూపే హైపటైటిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని లయన్స్ అడిషనల్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నైస్ స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక వెంకటరమణ కాలనీలోని కెఎన్ఆర్ స్కూల్ ఆవరణలో 9, 10 వ తరగతి విద్యార్థులకు'హైపటైటిస్ వ్యాధి లక్షణాలు- తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు' అనే అంశంపై అవగాహన, వ్యాసరచన పోటీలను నిర్వహించారు.లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ హైపటైటిస్ బి వైరస్ ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యూల్ బ్లూమ్ బర్గ్ గౌరవార్థం ఆయన జన్మదినాన్ని ప్రపంచ కాలేయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ కార్యదర్శి లయన్ సి గోవర్ధనగిరి, కేఎన్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ లయన్ గోపీనాథ్ ,లయన్ పవన్, లయన్ మంజునాథరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ఎదురుగా ఉన్న రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ వారితో కుమ్మక్కైపేషెంట్లను రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్‌లోనే టెస్టు చేయించుకోవాలని చెబుతున్నకొంతమంది డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఏఐవైఎఫ్ నాయకుల బృందం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ వార్డులు, క్యాజువాలిటీ, ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బిసన్న, నగర నాయకులు చంటి,హుస్సేన్ భాషలు ఉన్నారు. మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏ వార్డు వెళ్లిన అధిక సంఖ్యలో పేషెంట్ల దగ్గర రాయలసీమ దయకోస్నిక్ సెంటర్లకు సంబంధిం చిన రిపోర్టులే దర్శనమిస్తున్నాయని ముఖ్యంగా గైనిక్‌వార్డులో డాక్టర్లు మరీ నొక్కిరాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్లోని టెస్టులు చేయిం చుకోవాలని చెప్పడమే కాకుండా మరి ఇతర డైయాగ్నోష్టిక్స్ సెంటర్ టెస్టు లు చేయించుకొచ్చిన తిరిగి మరి రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ పంపిస్తున్నారని పేషంట్ బంధువులు వాపోయారని వారు తెలియజేశారు.రాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ మేనేజ్మెంట్ కొంతమంది డాక్టర్లతో కుమ్మక్కై వారి సెంటర్‌కు సంబంధించిన శాంపిల్ కలెక్షన్ బాయ్‌లనే ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు పంపించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శాంపిల్స్ సేకరిస్తున్న హాస్పిటల్ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ప్రవేట్ వ్యక్తులు శాంపిల్స్ సేకరిస్తున్న సందర్భంలో హాస్పటల్ సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోకపోవడం ప్రైవేటు దయాగ్నొస్టిక్ సెంటర్స్ యాజమాన్యాలు మరింత బరితెగించి స్వేచ్ఛగా హాస్పిటల్‌లో శాంపిల్స్ సేకరిస్తున్నారని ఇది కొంతమంది హాస్పిటల్ అధికారుల ప్రోత్సాహంతోనే జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా హాస్పటల్ సూపర్డెంట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించి, రాయలసీమ దయాగ్నొస్టిక్ సెంటర్‌లకి సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి హాస్పటల్ పేషెంట్ నుండి శాంపిల్స్ కలెక్షన్ చేస్తున్నరాయలసీమ డైయాగ్నోష్టిక్స్ సెంటర్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ సెంటర్లు సీజ్ చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

పనిచేసే మొబైల్స్ ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వం అప్పగించిన గర్భవతి, బాలింతల వివరాలను ప్రభుత్వం ఇచ్చిన మొబైల్స్ అప్‌లోడ్‌చేయాలని అధికారులు చెపుతున్నారని అయితే ఆ మొబైల్స్ పనిచేయడం లేనది ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధుల బృందం .లలిత. ఆర్ సుగుణమ్మ ,సులోచనమ్మలు శుక్రవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంచాలకులు కార్యాలయం నందు ఏసీడీపీఓ ఉషా, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇన్చార్జి ఉమామహేశ్వరి తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లకు ,ఎఫ్ఆర్ఎస్ ఫేస్ రికగ్నిషన్ సిస్టం లో వర్కరు, హెల్పర్ ఐరిస్ ఐడెంటిఫికేషన్ గవర్నమెంట్ ఇచ్చిన మొబైల్ లో చెయ్యాలని పై అధికారులు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన మొబైల్స్ పనిచేయడం లేదు కానీ పై అధికారులు గంట గంటకు మెసేజ్లు పెట్టి నాలుగో తేదీ నుండి గర్భవతులకు, బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. క్రొత్త మొబైల్ లో రిజిస్ట్రేషన్లు కావటం లేదు. మరి మొబైల్ ఈ విధంగా ఉంటే ఏ విధంగా పనిచేయాలో సంబంధిత అధికారులు పునరాలోచించుకోవాలన్నారు. వర్కర్స్‌కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అంతవరకు తెలంగాణ మాదిరిగా తక్షణమే వేతనాలు పెంచాలని లేనిపక్షంలో, ఈ పనులన్నీ చేయటం కుదరదని వినతిపత్రంలో తెలియజేయడం జరిగిందన్నారు. నాలుగు నెలల నుండి బిల్స్ లేక వేతనాలు సకాలంలో రాక సెంటర్ల నిర్వహణ కుటుంబ నిర్వహణ చాలా ఇబ్బంది అవుతుందని వారు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి టిఏ, డి ఎ లు లేక పదేపదే సమావేశాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని వారు తెలియజేశారు. తక్షణమే సంబంధిత అధికారులు వేతనాలు పెంచుతూ పై సమస్యలను పరిష్కరించిన యెడల వర్కర్స్ పనిచేయడం సులభతరం అవుతుందని వారు తెలియజేశారు.

గురుకులంలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- పత్తికొండ : పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.ఉమా కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతిలో ఎస్టీ క్యాటగిరి కి సంబంధించి, మరియు 8వ తరగతిలో ఓసి క్యాటగిరికి సంబంధించి మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు దారులు తమ స్టడీ సర్టిఫికేట్ తో పాటు, ఆధార్ కార్డును జతపరచాలన్నారు. 31 07.2023న సోమవారం ఉదయం 9 గంటలకు పాఠశాలకు చేరుకోవాలన్నారు. రాత పరీక్ష ద్వారా అర్హత కలిగిన విద్యార్థినిలను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

హెూటల్ బేకరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు : హెూటల్ బేకరీ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పని భద్రత కార్మికులకు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మిక శాఖ అధికారి బి. వెంకటేశ్వర్లకు ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ హెూటల్ బేకరీ కార్మికులు వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . హెూటల్ బేకరీ కార్మికులు పనిచేసేటప్పుడు గ్యాస్ ఫైర్ కావడం వేడివేడి పదార్థాలు వేడి నూనె ప్రమాదాలు ఇలాంటివి జరిగినప్పుడు హెూటల్ బేకరీ యాజమాన్యం వారు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. పనిచేసే చోట లేబర్ యాక్ట్ ప్రకారం గా వీరికి ఈఎస్ఐ, పీఎఫ్ , ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నప్పటికీ యాజమాన్యం, కార్మిక చలనాలు కట్టడంలోనిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికులకు అందవలసిన ప్రయోజనాలు రాలేక నష్టపోతున్నారన్నారు. తక్షణమే వీరిని దృష్టిలో పెట్టుకొని హెూటల్ అండ్ బేకరీ యాజమాన్యం వారితో "జాయింట్ మీటింగ్" ఏర్పాటు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో హెూటల్ బేకరీ వర్కర్స్ నాయకులు. జి. పురుషోత్తం టి. రామాంజనేయులు. ఆనందు. రంగనాయకులు. అయ్యన్న. మరియు తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీ బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తా

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : అన్ని విధాలుగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తానని కేడిసిసి బ్యాంకు చైర్ పర్సన్ ఎస్వీ విజయ మనోహరి తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో జిల్లా సహకర కేంద్ర బ్యాంకు చైర్ పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి సతీమణి ఎస్‌వి విజయ మనోహరి పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం భారీ జన సందోహం మధ్య ఘనంగా జరిగింది.ముందుగా ఆమె మహానేత వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం నకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తమ స్వగృహం నుండి వేలాది వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు వెంట రాగ భర్త ఎస్ వి మోహన్ రెడ్డి, విజయ పాల డైరీ చైర్మన్ ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి,ఎస్ రామచంద్ర రెడ్డి, నాగ రత్నమ్మలతో కలిసి తనయులు ఎస్ వి జనక్ రెడ్డి, ఎస్ వి సాయి జైదీప్ రెడ్డి లతో కలిసి బైక్ ర్యాలీ వేల మంది జన సమూహం తో నగర పుర వీదుల గుండా లక్ష్మి ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ రామాంజనేయులు ఆమెతో పాటు పాలకవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కుటుంబానికి బ్యాంకు కు విడదీయారని బంధమని, తమ మామ ఎస్ వి సుబ్బారెడ్డి గతంలో జిల్లా చైర్మన్‌గా ఆప్కాబ్ చైర్మన్ పదవిని చేపట్టారన్నారు. బ్యాంకు టర్నోవర్ ను 3000 వెల కోట్ల నుండి 4000 వెల కోట్ల కు తీసుక వెళ్ళడానికి కృషి చేస్తా అని ఆమె తెలిపారు.ప్రధానంగా మా కుటుంబంలో పాడి పంట లను తమకు జగన్నన్న అప్పగించారని, విజయ పాలడైరీ చైర్మన్ గా ఎస్ వి జగన్ మోహన్ రెడ్డికి పాడి పరిశ్రమ ను, తనకు పంటలను జగన్నన్న అప్పగించారని, ఆయన నమ్మకాన్ని ఎప్పుడు వృధా కానీయన్నారు. సహకార రంగంలోని రైతులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామన్నారు. రైతుల సహకారంతోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బలోపేతం అవుతుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, తిరిగి రుణాలు పొంది సహకరించాలన్నారు. జిల్లాలో 99 ప్రాథమిక సహకార సంఘాలకు గాను 33 సహకార సంఘాలు మల్టీపర్పస్ సెంటర్లుగా రూపాంతరం చెందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు డైరెక్టర్లు కేడీసీసీ బ్యాంకు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ వేతనం విడుదల చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్లు (పారిశుద్ధ కార్మికుల) తొమ్మిది నెలల నుంచి వేతనాలు రాక అర్ధాకలితో అలమటిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి వీరికి వేతనాలు విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్థానిక సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఏఐటీ యూసీ తాలుక అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ తిమ్మ గురుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తడి చెత్త పొడి వ్యర్థాల సేకరణ నిర్వహణ బాధ్యతలు గ్రీన్ అంబాసిడర్ల ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. ఒక పారిశుద్ధ కార్మికులకు నెలకు 6000 రూపాయలతో నియమించడం జరిగింది. ఇప్పటివరకు 9 నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా కార్మికులకు అర్ధాకలితో వారి కడుపులో కాలుస్తున్నారు. మరో పక్క వాలంటీర్లకు నెలకు 5000 చొప్పున ప్రతినెల ఇవ్వడం జరుగుతుందని, కానీ గ్రీన్ అంబాసిడర్లపై ఎందుకు ఇంత కక్ష అని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ మొత్తం మీద గ్రీన్ అంబాసిడర్లు 202 మంది ఉన్నారని ఇప్పటివరకు వేతనాలు ఇవ్వ లేదని తెలిపారు. ప్రభుత్వం తక్షణ స్పందించి వీరి వేతనాల విడుదల చేయాలని లేని పక్షంలో దశలవారీగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, ఏఐటీయూసీ నాయకులు దాదావలి, మునుస్వామి,సుంకన్న, నరసింహులు, చిన్నన్న, రాము,బడే సాబ్ పాల్గొన్నారు.

బ్రిడ్జిపై పడిన గుంతలను మరమ్మత్తు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : నగరానికి కూత వేట దూరంలో పెద్దపాడు దగ్గర ఉన్న బ్రిడ్జిపై పెద్ద గుంతలు పడడం వల్ల వాహనాల రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వేగంగా వచ్చిన వాహనాలు ఆ గుంతలో పల్టీలు కొడుతున్నాయి. శుక్రవారం సిపిఎం ప్రతినిధి బృందం ఆ బ్రిడ్జి దగ్గర ఉన్న రోడ్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ బ్రిడ్జిపై పడిన ఈ గుంతలను తక్షణమే మరమత్తు చేపట్టాలని లేకపోతే వాహనాధారులు బ్రిడ్జి పై నుండి కింద పడే అవకాశం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకుని బ్రిడ్జిపై పడిన గుంతలను తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఆయన కోరారు. ఈ రోడ్డు పరిశీలించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్ ఉన్నారు.

భారీ వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో భారీ వర్షాలు, నదుల్లో వరద ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు,వరద ప్రవాహాలు, సహాయ పునరావాస కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో తాడేపల్లి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, డిఆర్ఓ నాగేశ్వర రావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి మాట్లాడుతూ వరద ప్రాంతాల్లో పర్యటించాలని, ముంపు ప్రాంతా లు, పంటపొలాలను సందర్శించి బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు. మానవత్వంతో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు చేయండి. లోతట్టు, మునక ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు, సహాయ శిబిరాలకు తరలించేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయ శిబిరాలలో అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండల స్థాయి, సచివాలయ సిబ్బంది,వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మునక ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతంలో నీటి దిగ్బంధం లో ఉన్న ప్రజలకు 25కేజీల బియ్యం, కందిపప్పు, ఆయిల్, ఉల్లి, ఆలుగడ్డలు తదితర రేషన్ అందించండి. ఇందుకు ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్లు, ఎఫ్ పి షాపులలో రేషన్ సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలి. త్రాగునీటి ప్యాకెట్లు పంపిణీ కొరకు ఏర్పాటు చేసుకోవాలి. వరద ప్రాంతాల్లో నీరు తగ్గి సహాయ శిబిరాల నుంచి ఇళ్లకు పంపేటపుడు కుటుంబానికి రూ. 2వేలు, ఒక్కరే ఉంటే రూ. 1000లు ఇవ్వాలి. సహాయ కార్యక్రమాలు, పరిహారం పంపిణీలో పారదర్శకంగా మానవత్వంతో ఉండాలి. ఎక్కడ కూడా సహాయం అందలేదని ప్రభుత్వానికి మాట రాకూడదు. వర్ష గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి అన్నిచోట్లా బ్లీచింగ్ చేయండి. హెల్త్ క్యాంప్స్ చేయాలి. సిహెచ్సి, పీహెచ్సి లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ లలో మందులు స్టాక్ ఉంచుకోవాలి. వర్షాలకు పాములు వస్తాయని, యాంటీ డోస్ మందులు సిద్ధంగా ఉంచుకోవాలి. మునక ప్రాంతాలలో వరద నీటి ప్రభావం తగ్గాక దెబ్బతిన్న పాకలు, గుడిసెలు, గృహాలు తదితర ఆస్తి నష్టం వివరాల అంచనా నివేదికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి పైపు లైన్లు, రక్షిత మంచినీటి పథకాల్లో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో,పట్టణాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు...జల వనరులు, మైనర్ ఇరిగేషన్ శాఖలు నదుల్లోని నీటి నిల్వలు, పై ప్రాంతాల నుండి వస్తున్న వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో విరివిగా మొక్కలు నాటి , పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మనపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన సంబంధిత అధికారులను సూచించారు.శుక్రవారం నగర శివార్లలోని జగన్నాథ గట్టు, డ్వామా డిసిబిసి ట్రెనింగ్ సెంటర్ ప్రాంగణంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా డ్వామా వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మొక్కలు నాటినారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా డ్వామా వారి ఆధ్వర్యంలో దాదాపు 1200 మొక్కలు నాటే కార్యక్రమం జరుపుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణలో బాగంగా పచ్చదనం పెంపుదలకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలను విరివిగా నాటాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు.డ్వామా వారి ఆధ్వర్యంలోని, ఆలూరు, బనవాసి, కాల్వబుగ్గ నర్సరీలలో దాదాపు ఐదు లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.మొక్కలు నాటడం ఒకరోజుతో సరిపెట్టకుండ వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు ముఖ్యంగా అధికారులు ఈ కార్యక్రమంలో అత్యధికంగా పాల్గొనేలా చూడాలన్నారు. డ్వామా డిసిబిసి ట్రెనింగ్ సెంటర్ ప్రాంగణంలో ఉన్న వనాన్ని డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ కి వనములో ఉన్న 2500 టేకు చెట్లను, అల్ల నేరేడు చెట్లను, మామిడి చెట్లను, జామ చెట్లను, సీతాఫల చెట్లను, చూపించారు ఈ వనమునకు కాంపౌండ్ కూడా నిర్మించనున్నామని, ఈ పండ్ల చెట్లే కాకుండా పనస పండ్ల చెట్టును కూడా పెంచబోతున్నామని జిల్లా కలెక్టర్ గారికి వివరించారు. ఈ వన సంరక్షణకు ఏదైనా అవసరమైతే నా దృష్టికి తీసుకురావాలని డ్వామా పిడి కి సూచించారు. మా ఆధ్వర్యంలో దాదాపు ఐదు లక్షల మొక్కల సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ కి వివరించారు. అటవీ శాఖ వారు కూడా ఇదేవిధంగా వనాలను పెంచి సంరక్షించాలని ఫారెస్ట్ అధికారి శివశంకర్ రెడ్డి కి సూచించారు.ఆర్గానిక్ పండ్లను ఆకుకూరలను పండించి మిల్లెట్స్ కేఫ్ మాదిరిగానే కలెక్టరేట్ లో విక్రయించేలా చూడాలని డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డికి సూచించారు. నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, మెప్మా పీడీ మరియు డిఆర్డిఏ ఇన్చార్జి పిడి నాగ శివలీల. జిల్లా ఫారెస్ట్ అధికారి శివ శంకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు,డిపిఓ నాగరాజు నాయుడు,తదితర అధికారులు పాల్గొన్నారు.